క్లుప్తంగా

వాల్ పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున సేవా సమాఖ్య సభ్యులు, అర్చకులు

యాదగిరిగుట్ట: ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య రజతోత్సవాలకు సంబంధించి వాల్ పోస్టర్‌ను బుధవారం యాదాద్రి వైకుంఠ ద్వారం వద్ద శ్రీవైష్ణవ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రజతోత్సవాలకు శ్రీవైష్ణవ సేవా సభ్యులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య అధ్యక్షులు రామాచార్యులు, యాదాద్రి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీమాన్ నల్లంథీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధవాచార్యులు పాల్గొన్నారు.

నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడిగా బొడిగె లింగం


బొడిగె లింగంగౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా బొడిగె లింగంగౌడ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం పలువురు యువజన సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సార బాలయ్యగౌడ్, గునిగంటి రమేశ్, కొంగరి బాల్‌నర్సింహ, శెట్టి శ్రీనివాస్, కట్కూరి పాండు, కుడికాల రాంనర్సింహ, సాహేశ్, వంగూరి రాజు, ప్రవీన్, నాగరాజు, శ్రీను, సుధాకర్, జంగయ్య, బాబు, కీర్తి భాస్కర్, వంగూరి పాండు, కీర్తి సంజీవ, గునిగంటి వెంకటేశ్, పందుగ సోను, కొండ భాస్కర్, గిరి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న నాయకులు

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఎలుగు గోపమ్మ లింగయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును బుధవారం మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మయాదయ్య బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింత చంద్రయ్య, వల్లపు వెంకన్న, నోముల సాయిలు, తొంట భాస్కర్, ముక్కెర్ల వీరయ్య, వల్లపు యాదయ్య, గంట నర్సిరెడ్డి, గనగాని శ్రీరాములు, కత్తుల చంద్రయ్య, తొంట యాదగిరి, ముక్కెర్ల మల్లేష్, ముక్కెర్ల నరేష్, మహిళా నాయకులు ముక్కెర్ల పద్మ, మంజుల, సరస్వతి, తొంట నరేందర్, తొంట స్వామి, ముక్కెర్ల మచ్చగిరి, జిట్ట నవీన్, చరణ్, కొంపెల్లి సాయి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ తూర్పు మాఢ వీధిలో బుధవారం మేడ్చల్ జిల్లా రాంపల్లి కళా సాంస్కృతిక విశ్వకళా మండలి నృత్య గురువు రాంనర్సయ్య నృత్య ప్రదర్శన నిర్వహించారు. స్వామి వారి గీతాలతో పాటు కూచిపూడి, భరతనాట్యం పలువురు భక్తులను ఆకట్టుకుంది.

గుండెపోటుతో మాజీ ఎంపీటీసీ మృతి

బొమ్మలరామారం(తుర్కపల్లి) : తుర్కపల్లి మాజీ ఎంపీటీసీ నూనావత్ ఉమ్లానాయక్ (59) గుండెపోటుతో మృతి చెందాడు. తుర్కపల్లి మండలంలోని సంగ్యాతండాకు చెందిన ఉమ్లా నాయక్ 2006 సంవత్సరంలో తుర్కపల్లి ఎంపీటీసీగా టీడీపీ పార్టీ నుంచి గెలుపొందారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. బుధవారం జరిగిన ఆయన అంత్యక్రియల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, గిరిజనులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

మిర్యాల రామకృష్ణకు నివాళి

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ మిర్యాల రామకృష్ణ బుధవారం ఉదయం ఆకస్మికంగా మృతిచెందాడు. రామకృష్ణ మృతిపట్ల రాజకీయపార్టీల నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు. గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పలువురు నాయకులు పాల్గొని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

కారంచేడు మృతులకు..

భువనగిరి : పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద బుధవారం ప్రకాశం జిల్లా కారంచేడు మృతుల వర్ధంతిని నిర్వహించారు. కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం వారి చిత్ర పటాలకు పూలమాల వేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు కర్తాల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్, శ్రీకాంత్, ఈరపాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

- అంగన్‌వాడీ సెంటర్లకు సొంత భవనాలు కరువు
- సాధువెల్లిలో పెంకుటింట్లో కొనసాగుతున్న సెంటర్
- అరకొర వసతులతో ఇబ్బందులు


సాధువెల్లిలో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం


ఇరుకు గదిలో చిన్నారులకు పాఠాలు బోధిస్తున్న అంగన్‌వాడీ టీచర్

యాదగిరిగుట్ట రూరల్: చిన్నారుల ఆలనాపాలన చూస్తూ.. వారికి విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ముఖ్యభూమిక పోషిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక.. సమస్యల ఒడిలో చిక్కుకుని డీలా పడుతున్నాయి. మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు అద్దెభవనాల్లో కొనసాగుతుండగా, కొన్నిచోట్ల సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. యాదగిరిగుట్ట మండలంలో మొత్తం 48 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 8 సెంటర్లు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. యాదగిరిగుట్ట 2 సెంటర్, మాసాయిపేట 1, ప్రశాంత్ నగర్ 1, కొత్త గుండ్లపల్లి 2, సాధువెల్లి, యాదగిరిపల్లి 1, పెద్దకందుకూరులో 2 ఉన్నాయి. గ్రామాల్లో నెలకు 1000 రూపాయల చొప్పున అద్దె ఇస్తుండగా, పట్టణంలో 3000 అద్దె చెల్లిస్తున్నారు. ఇరుకుగా, అరకొర వసతులున్న ఆ భవనాల్లో చిన్నా రులను ఆడించాలన్నా, వారికి భోజనం పెట్టాలన్నా, చదువు చెప్పాలన్నా ఇబ్బందిగా మారుతుందని పలువురు వాపోతున్నారు.

సాధువెల్లిలో మరీ దారుణం..

యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో 2002 ఆగస్టు 15న అంగన్‌వాడీ సెంటర్ ప్రారంభించారు. అప్పటినుంచి ఓ పెంకిటిళ్లను అద్దెకు తీసుకుని అంగన్‌వాడీ సెంటర్‌ను నడిపిస్తున్నారు. గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ ఏర్పడి పదిహేను సంవత్సరాలు గడుస్తున్నా గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌కు సొంత భవనం లేకపోవడం గమనర్హం. ప్రస్తుతం ఉన్న పెంకుటిళ్లు శిథిలావస్థకు చేర డంతో పాటు ఎలుకల బెడదతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క గదే ఉండడంతో వర్షాకా లంలో వంట చేయడానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఓ పెంకుటిళ్లను అద్దెకు తీసుకుని సెంటర్‌ను నడిపిస్తున్నాం. పెంకుటిళ్లు శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందోనని భయపడుతూ ఉండాల్సి వస్తోంది. ఎలుకలు విపరీతంగా ఉండడంతో సెంటర్‌లో ఎలాంటి ఫైల్స్ ఉంచలేకపోతున్నాం. వంట సామగ్రి, గుడ్లను పాడుచేస్తున్నాయి. పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. సెంటర్‌కు సొంత భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరుతున్నాం.

– పద్మ, అంగన్‌వాడీ టీచర్,సాధువెల్లి

వర్షం వస్తే కురుస్తుంది



అంగన్‌వాడీ భవనంలో వంటలు చేయాలంటే ఇబ్బంది పడుతున్నాం. పెంకుటిళ్లు వర్షం వస్తే కురుస్తుంది. ఇందులో ఉన్న వంట సామగ్రి తడుస్తుంది. పిల్లలకు వంటలు చేయడానికి వేరే గది లేదు. ఎలుకలు అటు ఇటు తిరుగుతూ వంట సామగ్రిని పాడుచేస్తున్నాయి నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించి ఇవ్వాలని అధికారులను వేడుకుంటున్నాం.

–నర్సమ్మ , అంగన్‌వాడీ ఆయా

షియా ముస్లింల ఆధ్వర్యంలో మాతం ప్రదర్శన



మాతం ప్రదర్శనలో పాల్గొన్న షియా ముస్లింలు

భువనగిరి : భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో బుధవారం మొహర్రం 10వ రోజు అ శూరా పురస్కరించుకుని పట్టణంలో మాతం ప్రదర్శన నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త మనువడు ఇమాం ,హసన్,హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ మాతం ప్రదర్శనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం జంఖానా గూడెం లోని హజ్రత్ అబ్బాస్ పీర్ల చావడి నుంచి ఖాజీ మొహల్లా బీబీ కా ఆలం ఆషూర్ ఖానా వరకు మాతం మాతం ప్రదర్శన కొనసాగింది. అనంతరం రాత్రి హైదరాబాద్ చౌరస్తాలోని సోయే పీర్ దర్గా నుంచి దర్గా కమాన్‌వద్ద ఉన్న షహజాద్ ఖాసీం పీర్ల చావడి వరకు కత్తులతో ఎదను బాదుకుంటూ రక్తం చిందించారు. ఈ సందర్భంగా షయా ముస్లిం మత పెద్ద హసిమ్ అరిప్ ధార్మిక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, షియా ముస్లిం సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్, ప్రతినిధులు లాయిక్ అలీ, కల్బె హుస్సేన్,తఖీ హుస్సేన్, హైదర్ అలీ,అస్గర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహ

భువనగిరి రూరల్ : ప్రజా సమస్యలన పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యు డు కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సీపీఎం మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరుబాట నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో నేటికి మురుగు కాల్వలు, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల భారీన పడుతు న్నారన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 22, 23తేదీల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట, 29న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగరాణి, సిలివేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేశ్, మోటె ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ‘సీపీఎం పోరుబాట’


ఆలేరురూరల్ : మురుగు కాలువను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు


రామన్నపేట : సిరిపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు, ప్రజలు

ఆలేరురూరల్ : ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గం విఫలమైందని సీపీఎం పట్టణ అధ్యక్షుడు ఎం.ఎ ఇక్బాల్ అన్నారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, మురుగునీరు కాలువల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఇళ్ల మధ్య మురుగునీరు నిలిచి దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేష్, బాలరాజు, నాగరాజు, పరుశరాములు, విప్లవ్, రమేష్, ఖలీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం – వెల్మినేడుకు బీటీ రోడ్డు వేయాలి

రామన్నపేట : మండలంలోని సిరిపురం – వెల్మినేడుకు బీటీ రోడ్డు వేయాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య అన్నారు. బుధవారం సిరిపురం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిపురం – వెల్మినేడుకు వెళ్లే రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, బడుగు రమేష్, మిర్యాల భాస్కర్, భారత మృత్యుంజయ, దాడి మల్లారెడ్డి, సుభాస్‌రెడ్డి, గుంజె సైదులు, మోటె స్వామి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు, ర్యాక్ బహూకరణ


పుస్తకాలు బహూకరిస్తున్న దాతలు

మోత్కూరు : మండల కేంద్రంలోని గ్రంథాలయానికి దోర్నల శ్రీరాములు జ్ఞాపకార్థం ఆయన కుమారులు బుధవారం ఒక ర్యాక్, 200 పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంల హరిబాబు, గిరిబాబు, పద్మజ, హైమావతి, కౌన్సిలర్ పురుగుల వెంకన్న, మహ్మద్ అలీ, మహ్మద్ సోహైల్ అలీ, పాఠకులు ముసురం వెంకన్న, బైరు యాకస్వామి, బండారు చిరంజీవి, చేపూరి భిక్షం, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుల నిర్మూలన కమిటీ ఎన్నిక

మర్రిగూడ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తిరగండ్లపల్లి గ్రామంలో బుధవారం బెల్ట్‌షాపుల నిర్మూలన కమిటీని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. బెల్ట్‌షాపుల నిర్మూలన కమిటీ గ్రామశాఖ అధ్యక్షుడిగా కొలుకులపల్లి శంకర్, సభ్యులుగా అయితపాక జంగయ్య, సిద్దాపురం జంగయ్య, రామిడి రామచంద్రారెడ్డి, నీలకంఠం కృష్ణయ్య, రామిడి జంగారెడ్డి, బత్తులకేసరి భానుప్రకాశ్, వల్లపు కృష్ణయ్య, పోలె జంగయ్య, వెంకటయ్య, రామిడి రాజు ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రజలు కృషి చేయాలని కోరారు. బెల్టు షాపులు నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ ర్యాలీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఊరూరా పీర్ల సందడి

జిల్లా వ్యాప్తంగా బుధవారం మొహర్రం ను కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీర్లను డప్పుచప్పుళ్ల మధ్య వీధుల్లో ఊరేగించారు. అలావ్ చుట్టూ ఆటలు ఆడి, పాటలు పాడారు. భక్తులు పీర్లకు దట్టీలను, పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

–సాక్షి నెట్‌వర్క్


చండూరు మండలం చామలపల్లిలో పీరు ఎత్తుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


భువనగిరి రూరల్ : మన్నెవారిపంపులో..


ఆత్మకూరు(ఎం)లో..


బొమ్మలరామారం : పీర్లను ఊరేగిస్తున్న నాగినేనిపల్లిలో గ్రామస్తులు


మోటకొండూర్ : చాడ గ్రామంలో..


భువనగిరి : పీర్లకు దట్టీలు కడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

భువనగిరి : భువనగిరి పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష తులసి సహస్ర నామార్చన నిర్వహించారు. పట్టణంలోని మురళీకృష్ణ దేవాలయంలో సహస్ర పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయిబాబా ఆలయం, సంతోషిమాత ఆలయం, నల్లగొండ చౌరస్తాలోని రాంతడాక్ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో బుధవారం తొలి ఏకాదశిని పురస్కరించుకుని సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు వ్రత పూజలు నిర్వహించారు. కాగా తెల్లవారుజామున శ్రీ లక్ష్మీనారాయణస్వామి మేలుకొలుపు, స్వామి ధ్వజ గంగాస్నానం, స్వామివారి పంచవ్రత పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ అంకం వినోద్, భజన మండలి అధ్యక్షుడు బత్తుల మహేశ్, ఉపాధ్యక్షుడు గోశిక శివకుమార్, సహాయకార్యదర్శి సుబ్రమణ్యం, వేముల నాగరాజు, అంకం మురళి, జోగు బుచ్చిబాబు, బాలాజీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తొలి ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని దేవలమ్మనాగారం గ్రామంలోని శ్రీ ఆదిమహావిష్ణువు దేవాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి పల్లకిసేవలో పాల్గొని పల్లకిని మోశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, నాయకులు పబ్బు రాజుగౌడ్, కొయ్యడ సైదులు, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, సుర్వి నర్సింహ్మగౌడ్, బోయ దేవేందర్, భాస్కర్, సుర్గు రాజమ్మ, శ్రీను, స్వామి, సందగళ్ల సతీష్, సుర్కంటి నవీన్‌రెడ్డి, శేఖర్, రమేష్, పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో తొలి ఏకాదని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మూల విరాట్‌కు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తులసీదళాలతో అర్చనలు నిర్వహించారు. మహిళలు దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం తొలి ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్యక్రమంలో పలువురు పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. రాజాపేట, రఘునాథపురం గ్రామాల్లో భక్తులు నగర సంకీర్తన చేశారు. ఆయా కార్యక్రమాల్లో చిలక లక్ష్మీనారాయణ, ఉప్పల రమేష్, నంగునూరి రాజేశ్వర్, వల్లకాటి బాబూరావు, సామల భాస్కర్, మహిళలు మదూరి సునంద పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, మాజీ సర్పంచ్‌లు, మహిళలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో తొలి ఏకాదశి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీకనక దుర్గా దేవి దేవాలయం, సాయిబాబా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.


భువనగిరి : మురళీకృష్ణ దేవాలయంలో సహస్ర పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న భక్తులు


భూదాన్‌పోచంపల్లి : లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు


చౌటుప్పల్ : ఆది మహావిష్ణువు ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


రామన్నపేట: చెన్నకేశవ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


రాజాపేట : రఘునాథపురంలో నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు


ఆత్మకూరు(ఎం) : కనకదుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళా భక్తులు


భువనగిరి : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న పురోహితులు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

వలిగొండ : మండలంలోని నాతాళ్లగూడెంలో ఇటీవల అనారోగ్యానికి గురైన ఉద్దగిరి ఎల్లయ్య ఇటీవ మృతి చెందాడు. గ్రామానికి చెందిన నిమ్మల శోభన్ గౌడ్ బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నరేష్ గౌడ్, ఉద్దగిరి భాస్కర్, పెద్ద నర్సింహ, చిన్న నర్సింహ, బుచ్చయ్య, ముత్యాలు, బాలకృష్ణ, రాజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని బోగారం గ్రామంలో కూనూరు లక్ష్మయ్య బుధవారం మృతిచెందాడు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూనూరు సాయికుమార్ మృతదేహంను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

భువనగిరి : పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దాతులు ఊట్కూరి నాగమణి, భాస్కర్‌లు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాడూరి చంద్రయ్య, దొంత లక్ష్మణ్, తాడూరి కిష్టయ్య, తాడెం రాజశేఖర్, సంతోష్‌కుమార్, తాడూరి భిక్షపతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

భువనగిరి : ఈ నెల 19న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు భూసి మహేష్ పిలుపుని చ్చారు. బుధవారం పట్టణంలో జరిగిన ఎ మ్మార్పీఎస్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై మరోసారి పోరాటం చేసేందుకు మాదిగలు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కూరం రమేష్, నాయకులు వీరస్వామి, మహేష్, శంకర్,నాగరాజు, మహేందర్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో దూడ మృతి

బొమ్మలరామారం : కుక్కల దాడిలో దూడ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకా రం.. మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన ఈదుల కంటి రా జిరెడ్డి తన వ్యవసాయబావి వద్ద కట్టేసిన దూడపై బుధవారం ఉదయం కుక్కలు దాడి చేశాయి. అది గమనించిన రాజిరెడ్డి కుక్కలను తరి మి దూడను రక్షించే ప్రయత్నం చేసిన ఫ లితం లేకుండా పోయింది. అప్పటికే దూడ మృతి చెందింది. స మీపంలోని ఫౌల్ట్రీ ఫామ్ యాజమాన్యం విచ్చలవిడిగా చనిపోయిన కోళ్లను బయట పడవేయ డంతో వాటిని తింటూ పశువులపై దాడుల కు పాల్పడుతున్నాయని రైతు ఆరోపించాడు.

● ఒరిగిన విద్యుత్ స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం



ఆత్మకూరు(ఎం) : మండలంలోని రాయిగిరి–మోత్కూరు మెయిన్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ స్తంభం ఓ వైపునకు ఒరిగి ప్రమాదకరంగా మారింది. ఏ క్షణం కూలుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల వీచిన ఈదురుగాలులకు ఎక్కడ పడిపోతుందోనని జనాలు భయపడ్డారు. నిత్యం జనాలు తిరిగే వీధిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఒరిగి హైమాస్ట్ స్తంభాన్ని తొలగించి నూతన హైమాస్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.